ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగంగా పరిశీలించాలి

మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య

మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య

ఖమ్మం, నవంబర్ 22 : ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గతంలో వచ్చిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఆదేశించారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని మున్సిపల్ కార్యాలయంలోని తన చాంబర్‌లో వివిధశాఖల అధికారులతో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు. సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకరావాలని అన్నారు. కార్యక్రమంలో సుడా పరిధిలోని మండలాకు చెందిన ఎంపీవోలు, ఇరిగేషన్ అధికారులు, రెవెన్యూ అధికారులు, డీటీసీపీవో ప్రసాద్, ఏపీవో ఖాదర్, జేపీవో భాస్కర్ పాల్గొన్నారు.

'లేఅవుట్ ఏర్పాటకు అన్ని అనుమతులూ తీసుకోవాలి'

లే అవుట్‌ను పరిశీలిస్తున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి

ముదిగొండ, నవంబర్ 22: రియల్ ఎస్టేట్ లేఅవుట్లకు అన్ని అనుమతులూ తీసుకోవాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి స్పష్టం చేశారు. మండలంలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో నిర్వాహకులు ఏర్పాటుచేసిన లేఅవుట్‌ను శుక్రవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వ భూమిని ఆక్రమించి లేవుట్ వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తహసీల్దార్ సునీతా ఎలిజిబెత్, ఆర్ఐ వహీదా, సర్వేయర్ ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

15 మందికి నియామక పత్రాలు

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్ 22: జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో(కేజీబీవీ) ఖాళీగా ఉన్న పీజీసీఆర్‌టీ, సీఆర్‌టీ పోస్టుల భర్తీకి సంబంధించి శుక్రవారం 15మందికి నియామక పత్రాలు అందజేశారు. వెంటనే రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. డీఈవో సోమశేఖరశర్మ, సూపరింటెండెంట్ శ్రీధర్, జీసీడీవో తులసి పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సత్తుపల్లి బ్రాంచ్ వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **గంజాల సుజాత**, W/o. **గంజాల సత్యనారాయణ**, **వయస్సు** : 44 సం॥లు, **వృత్తి** : గృహిణి, **నివాసం:** ఇ.నెం. అడుసర్లపాడు గ్రామం, వేంసూరు మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు ప్రాతఫూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : జిల్లా రిజిష్ట్రార్ మరియు జిల్లా పరిషత్ ఖమ్మం, వేంసూరు మండల పరిషత్, సత్తుపల్లి సబ్ రిజిష్ట్రార్ వారి ఇరాకా అడుసర్లపాడు గ్రామపంచాయితీ అడుసర్లపాడు గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా అడుసర్లపాడు గ్రామములో నా స్వార్జితమై నా స్వాధీన యాజమాన్య అనుభవ హక్కుభుక్తములో ఉన్న నివేశన స్థలము సర్వే నెం. 282/ఇ మింజమలె విస్తీర్ణం 548 చ॥గ॥ల స్థలములో నా పేరుతో నిర్మించుకొన్న 2-74 నెంబరు గల రేకుల ఇల్లు (Assessment No.163) 100 అడుగుల ప్లింత్ ఏరియా, లెట్రిన్ మరియు బాత్‌రూమ్ (6x6=36 అడుగులు), కరెంట్ సర్వీస్ కనెక్షన్ యుక్తముగా **డాక్యుమెంట్ నెం: 1877/2024,** గల ఆస్తికి సరిహద్దులు : **తూర్పు:** ఆర్&బి రోడ్డు - ఆస్తి కొలత 40 అడుగులు, **దక్షిణము** :గుండాల వెంకటేశ్వరరావు గారి నివాసరమ, ఆస్తి కొలత 106 అడుగులు, **పడమర :** మునగాల నాగేశ్వరరావు గారి నివేశన స్థలము, ఆస్తి కొలత 53 అడుగుల, **ఉత్తరం:** గుండాల వెంకటేశ్వరరావు గారి ఇల్లు (ఇ.నెం. 2-79), ఆస్తి కొలత 106 అడుగులు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

స్పోకెన్ ఇంగ్లిష్‌పై టీచర్లకు శిక్షణ

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్ 22: నగరంలోని శాంతినగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్పోకెన్ ఇంగ్లిష్‌పై ఇంగ్లిష్ టీచర్లకు రెండో విడత శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో సోమశేఖరశర్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు ఆంగ్లంలో మాట్లాడటానికి వెసులుబాటు కల్పిస్తూ విద్యార్థులకు ప్రత్యేక స్పోకెన్ ఇంగ్లిష్ డ్రైవ్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. హెచ్ఎం డాన్ బాస్కో, ఇంగ్లిష్ లాం గ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ కో ఆర్డినేటర్ జే జగదీష్, రిసోర్స్‌పర్సన్స్ రా మనాథం, శ్రీనివాస్, వసంత పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **కల్లూరు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **తాళ్ళూరి విజయ కుమారి**, W/o. **వెంకటప్పయ్య**, **వయస్సు** : 41సం॥లు, **వృత్తి** : గృహిణి, **నివాసం:** ఇ.నెం. 4-37, కలకొడిమ గ్రామం, తల్లాడ మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు ప్రాతఫూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా రిజిష్ట్రారు, జిల్లా పరిషత్ ఖమ్మం, కల్లూరు సబ్ రిజిష్ట్రారు వారి ఆఫీసు పరిధిలోని తల్లాడ మండలం, కలకొడిమ గ్రామ పంచాయితీ, కలకొడిమ రెవిన్యూ గ్రామంలో గల విస్తీర్ణం. 172-83 చ॥గజములకు సమానమగు 144.48 చ॥మీటర్లు నివేశన స్థలము మరియు సదరు స్థలములో 4-37 (Assessment No.188) ఇంటి నెంబరు గల ఆర్.సి.సి. బిల్డింగు వైశాల్యం. 135-00 చ॥అడుగులు మరియు ఇందుగల విద్యుత్ ఫిట్టింగ్స్, సమస్త ఫిక్చర్స్ యుక్తముగా **డాక్యుమెంట్ నెం: 846/2024,** గల స్థిరాస్తినకు సరిహద్దులు : **తూర్పు:** గ్రామ పంచాయితీ రోడ్డు, **పడమర:** తాళ్ళూరి రామకృష్ణ గారి స్థలము, **ఉత్తరం:** తాళ్ళూరి వెంకటేశ్వర్లు గారి ఇల్లు, **దక్షిణము:** తాళ్ళూరి నారాయణ గారి ఇల్లు.

పలివెల గణేష్ బాబు
అడ్వకేట్, కొత్తగూడెం.సెల్ : 9849246278

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **కల్లూరు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **ఉబ్బన రవీంద్రబాబు**, S/o. **(లేటు) తిరుపతయ్య**, **వయస్సు** : 36 సం॥లు, **వృత్తి** : వ్యవసాయం, **నివాసం:** ఇ.నెం. 3-52 కొత్తనారాయణపురం గ్రామం, కల్లూరు మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు ప్రాతఫూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా, కల్లూరు సబ్ రిజిష్ట్రారు వారి అధికార పరిధిలోని, ఖమ్మం జిల్లా, కల్లూరు రెవిన్యూ మండల పరిధిలోని, నారాయణపురం గ్రామ పంచాయితీ ఏరియాలోని, నారాయణపురం రెవిన్యూ రికార్డు దాఖలా విస్తీర్ణం. 264.00 చ॥గజములు స్థలము లేదా 220.73 చ॥మీటర్లు నివేశన స్థలము మరియు దానిలోని గల ఇ.నెం. 3-69 (Assessment No.274) నెంబరు గల ఆర్.సి.సి. బిల్డింగ్ వైశాల్యం. 144 చ॥అడుగులు, **డాక్యుమెంట్ నెం: 1571/2024,** గల స్థిరాస్తినకు సరిహద్దులు : **తూర్పు:** నా స్వంత స్థలము, **పడమర:** గ్రామ పంచాయితీ రోడ్డు, **ఉత్తరం:** గ్రామ పంచాయితీ రోడ్డు, **దక్షిణము:** వడ్డేపల్లి దయాకర్ గారి ఇల్లు.

పలివెల గణేష్ బాబు
అడ్వకేట్, కొత్తగూడెం.సెల్ : 9849246278

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

* I, **MUDALAKAR KIRANKUMAR** CHANGED MY NAME AS MUDHALKAR KIRANKUMAR, S/O. MUDHALKAR MANOHAR RAO, R/O. 22-1-134, AYYAPPA NAGAR, PALVANCHA - 507115, BHADRADRI KOTHAGUDEM DIST. T.G. KMM-

WANTED

★**హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను,** పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-338964-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే.. భయపడొద్దు

కార్యకర్తలతో మాజీ మంత్రి హరీశ్‌రావు

మాజీమంత్రి హరీశ్‌రావుకు సమస్యలు వివరిస్తున్న న్యాయవాదులు

ఖమ్మం/ ఖమ్మం లీగల్, నవంబర్ 22 : బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఖమ్మం పర్యటనలో భాగంగా శుక్రవారం ఉదయం 11గంటలకు ఖమ్మం నగరంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయం(తెలంగాణ భవన్)కు వచ్చారు. ఆయనతోపాటు మాజీ మంత్రులు పువ్వాడ అజయ్‌కుమార్, కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ తదితరులు ఉన్నారు. హరీశ్‌రావును కలిసేందుకు, ఆయనతో ఫొటోలు దిగేందుకు కార్యకర్తలు, నాయకులు ఉత్సాహం చూపారు. ప్రతి కార్యకర్తతో కరచాలనం చేస్తూ ఉద్యమకారులను, పరిచయం ఉన్న నాయకులను, కార్యకర్తలను ఆత్మీయంగా పలకరించారు. వారి కుటుంబసభ్యుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. మంచి రోజులు రానున్నాయని, ఏ ఒక్కరూ బాధపడాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్రంలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని కేసులకు భయపడాల్సిన పనిలేదన్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని సీఎం రేవంత్‌రెడ్డి వమ్ముచేశాడని, కాంగ్రెస్‌కు ఓటువేసిన ప్రజలే ఛీదరించుకుంటున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్, డీసీసీబీ మాజీ చైర్మన్ నాగభూషణం, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, బొమ్మెర రామ్మూర్తి, బెల్లం వేణు, ఎడ్లపల్లి ప్రసాద్ పాల్గొన్నారు.

హరీశ్‌రావును కలిసిన న్యాయవాదులు

భారత రాష్ట్ర సమితి లీగల్ సెల్ ఆధ్వర్యంలో హరీశ్‌రావును న్యాయవాదులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఖమ్మం జిల్లా కోర్టులో ఉన్న నాన్ క్యాడర్ పోస్టులను క్యాడర్ పోస్టులుగా చేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని, దీనివల్ల కక్షిదారులకు తక్షణ న్యాయసహాయం అందదని తెలిపారు. నాన్ క్యాడర్ పోస్టులను పూర్తిచేయకపోవడం వల్ల న్యాయవాదులు, పోలీసులతోపాటు కక్షిదారులకు ఇబ్బంది కలుగుతున్నదని విన్నవించారు. న్యాయవాద రక్షణ చట్టంని అసెంబ్లీలో ప్రవేశపెట్టే విధంగా చూడాలని హరీశ్‌రావును కోరారు. కార్యక్రమంలో బిచ్చాల తిరుమలరావు, కొత్త వెంకటేశ్వరరావు, సుగుణరావు, దిలీప్‌చౌదరి, నిరోషా, షేక్ మల్సూర్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మామిళగూడెం, నవంబర్ 22 : నగరంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు శనివారం అంతరాయం ఏర్పడుతుందని టీజీఎన్‌పీడీసీఎల్ ఖమ్మం మమతా రోడ్డు ఫీడర్ ఏఈఈ లక్ష్మణ్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. మమత రోడ్డు సబ్‌స్టేషన్ పరిధిలోని శ్రీనగర్ కాలనీ 11కేవీ ఫీడర్‌లో విద్యుత్ మరమ్మతుల కారణంగా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. శ్రీనగర్ కాలనీలోని రోడ్డు నెంబర్ 9 నుంచి 15 వరకు వినియోగదారులు సహకరించాలని కోరారు.

నేడు చెరుకు రైతుల రాష్ట్ర సదస్సు

వైరాటౌన్, నవంబర్ 22: నేలకొండపల్లి మండలం ముటాపురంలో శనివారం జరిగే చెరుకు రైతుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం కార్యదర్శి బొంతు రాంబాబు కోరారు. శుక్రవారం సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ మండలంలో ప్రచారం నిర్వహించారు. సదస్సులో చెరకు రైతుల సంఘం జాతీయ అధ్యక్షుడు రవీంద్రన్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్ పాల్గొంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు మల్లంపాటి రామారావు, బాణాల శ్రీనివాసరావు, చెరకు రైతులు, కామినేని రవి, పల్లెబోయిన కృష్ణ, నర్వనేని యుగంధర్ పాల్గొన్నారు.

రేపు మధిరలో ప్రజాపాలన విజయోత్సవాలు

మామిళ్లగూడెం, నవంబర్ 22: మధిర ప్రాంతంలో ఆదివారం ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. దెందుకూరు గ్రామంలోని ఫంక్షన్‌హాల్‌లో సాయంత్రం 6 గంటల నుంచి కార్యక్రమం ఉంటుందని, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, ప్రజా ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు.

రేపు బీసీ టీచర్ల సమావేశం

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్ 22: నగరంలోని ఐఎంఏ హాల్‌లో ఆదివారం బీసీ ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసినట్లు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామచంద్రరావు, శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యఅతిథిలుగా బీసీటీయూ రాష్ట్ర అధ్యక్షుడు సుంకర శ్రీనివాస్ హాజరవుతారని, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

ఖమ్మంలో సహస్ర చండీయాగం

ఖమ్మం సిటీ, నవంబర్ 22: కలికాలంలో అకాల మృత్యుదోష నివారణ, సకల అరిష్ట దోష నివారణ, అనారోగ్యాల నుంచి రక్షణ, ప్రజల సుభిక్షం, సురక్షితం కోసం సహస్ర చండీయాగం ఖమ్మంలో తొలిసారిగా నిర్వహిస్తున్నారు. ఈ నెల 24 నుంచి 29వ తేదీ వరకు మహాపూర్ణాహుతి, అన్నసంతర్పణ నిర్వహిస్తామని యాగబ్రహ్మ రాజోలు భానురవికిరణ్‌శర్మ భవ్యశ్రీ వృద్ధాశ్రమం, జ్యోతిష్యాలయం నిర్వాహకులు సునీత అమ్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

యోగ శిక్షణ తరగతులు

వైరారూరల్, నవంబర్ 22: మండలంలోని గొల్లపూడి ప్రభుత్వ ఆయుర్వేద కేంద్రంలో శుక్రవారం యోగ శిక్షణ తరగతులను డాక్టర్ రాకేశ్ ప్రారంభించారు. యోగ శిక్షకురాలు పైళ్ల పద్మావతి యోగ శిక్షణ ఇచ్చారు. పంచాయతీ కార్యదర్శి సునీత, వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ మూల్యం చెల్లించక తప్పదు'

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్ 22 : విద్యారంగ సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదని టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి విజయ్, మాజీ పీడీఎస్‌యూ జిల్లా నాయకుడు ధరణి కృష్ణ హెచ్చరించారు. నగరంలోని ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ప్రొగ్రెసివ్ డెమోక్రటిక్ స్టూడెంట్స్ యూనిటీ పీడీఎస్‌యూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కాలేజీ నిర్మాణ జనరల్ బాడీ సమావేశం జరిగింది. సమావేశంలో అధ్యక్షుడు లక్ష్మణ్, కార్యదర్శి వెంకటేష్ పాల్గొన్నారు.

డాక్టర్ గంగరాజు సేవలు అభినందనీయం

పెనుబల్లి, నవంబర్ 22: దివ్యాంగులందరికీ ఉచితంగా బస్‌పాస్‌లను ప్రతి సంవత్సరం అందజేస్తున్న డాక్టర్ వేము గంగరాజు సేవలు అభినందనీయమని సత్తుపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ యూ రాజ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం కల్లూరు మండలంలోని పెద్దకోరుకొండి గ్రామపంచాయతీ వద్ద మాజీ సర్పంచ్ వేము రత్తమ్మ ఆధ్వర్యంలో డాక్టర్ గంగరాజు ఆర్థికసాయంతో అర్హులైన దివ్యాంగులకు ఉచితంగా ఆర్టీసీ బస్‌పాసులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు, కంచి సాంసన్, దివ్యాంగుల గ్రామ అధ్యక్షుడు వేమిరెడ్డి జానారెడ్డి, వడ్రానపు హరికృష్ణపాల్గొన్నారు.

24 లోగా సర్వే పూర్తికి కృషిచేయాలి: ఆర్డీవో

బోనకల్లు: సమగ్రసర్వేను పరిశీలిస్తున్న ఆర్డీవో నరసింహారావు

బోనకల్లు/ ఎర్రుపాలెం/ మధిర రూరల్, నవంబర్ 22: ఈ నెల 24లోగా సమగ్ర సర్వేను పూర్తిచేసేందుకు కృషి చేయాలని ఖమ్మం ఆర్డీవో నరసింహారావు సూచించారు. బోనకల్లు, ఎర్రుపాలెం, మధిర మండలాల్లో శుక్రవారం పర్యటించిన ఆయన.. ఆయా గ్రామాల్లో కొనసాగుతున్న సమగ్ర కుల గణన సర్వేను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బోనకల్లు, ఎర్రుపాలెం మండలాల్లో ఇప్పటి వరకు 85 శాతం సర్వే పూర్తయిందని అన్నారు. మరో రెండు రోజుల్లో వంద శాతం పూర్తి చేయాలని సూచించారు. అనంతరం బోర్డర్ చెక్‌పోస్టు వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం తనిఖీ కేంద్రాన్ని పరిశీలించారు. తహసీల్దార్ పున్నంచందర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎర్రుపాలెం మండలంలో పర్యటించిన ఆయన.. అక్కడి చెక్‌పోస్టును కూడా పరిశీలించారు. తరువాత సమగ్ర ఇంటింటి సర్వే స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. తహసీల్దార్ ఉషాశారద, ఎంపీవో శ్రీలక్ష్మి, ఆర్ఐలు రవి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. మధిర మాటూరు క్రాస్‌రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన పీసీసీ చెక్‌పోస్టును కూడా తనిఖీ చేసి పోలీస్ సిబ్బందికి సూచనలు చేశారు. తహసీల్దార్ రాంబాబు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

చెరువు నుంచి అక్రమంగా మట్టి తోలకాలు

చెరువు నుంచి మట్టి తోడి ట్రాక్టర్లలో నింపుతున్న యంత్రం

ముదిగొండ, నవంబర్ 22: మండలంలోని కట్టకూరు చెరువు నుంచి జోరుగా అక్రమ మట్టి తోలకాలు జరుగుతున్నాయి. కట్టకూరు నుంచి సీతారాంపురానికి బీటీ రోడ్డు మంజూరుకాగా.. కొద్ది రోజుల క్రితం పనులు మొదలుపెట్టారు. రోడ్డు నిర్మాణంలో భాగంగా చెరువు మట్టిని వినియోగిస్తున్నారు. చెరువు కట్టపైనే రోడ్డు నిర్మిస్తుండడంతో తన పని మరింత సులువైందని కాంట్రాక్టర్ అనుకున్నట్లుగా కన్పిస్తోంది. చెరువు మట్టిని వ్యవసాయ భూములకు రైతులు మినహా ఎవరు తోలుకున్నా పన్నులు చెల్లించి అనుమతలు తీసుకోవాల్సి ఉంటుంది. కానీ సదరు కాంట్రాక్టర్ ఇవేమీ చేయకుండానే దర్జాగా చెరువు మట్టిని తరలిస్తున్నాడు. అయితే, మట్టి తోలకాన్ని స్థానికులు అడ్డుకున్నప్పుడు తమకు అనుమతులు ఉన్నాయంటూ చెబుతున్నారు తప్ప పత్రాలు చూపలేదు. అయితే, స్థానికుల ఫిర్యాదుతో ఇరిగేషన్ అధికారులు వచ్చి మట్టి తోలకాన్ని అడ్డుకున్నారు. అయినా మరోసారి మట్టి తరలించే ప్రయత్నం చేయగా స్థానికులు ఆందోళనకు దిగారు. రోడ్డు పనులకు చెరువు మట్టిని ఎలా వాడతారని ప్రశ్నించారు. రోడ్డు నాణ్యత దెబ్బతింటుందని నిలదీశారు. దీంతో పనులు అపివేశారు. ఈ విషయంపై ఇరిగేషన్ డీఈని వివరణ కోరగా.. కట్టకూరు చెరువు నుంచి మట్టి తోలకానికి తాము ఎలాంటి అనుమతులూ ఇవ్వలేదని సమాధానమిచ్చారు.

బ్రౌన్స్ కళాశాలలో ఓరియంటేషన్ ప్రోగ్రాం

మాట్లాడుతున్న కళాశాల చైర్మన్ పారుపల్లి ఉషాకిరణ్

కొణిజర్ల, నవంబర్ 22: మండలంలోని అమ్మపాలెంలో గల బ్రౌన్స్ ఫార్మసీ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరం బీ ఫార్మసీ, ఫార్మ్‌డీ కోర్సుల్లో ప్రవేశాన్ని పొందిన నూతన విద్యార్థులకు ఔషధశాస్త్రంపై అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు. జిల్లా ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర ఎల్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ఔషధశాస్త్రం ప్రాధాన్యతను వివరించి ప్రతి విద్యార్థి క్రమశిక్షణ, అంకితభావంతో కృషి చేసి చక్కని ప్రనాణికతో విద్యను అభ్యసించాలన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్ రాజేశ్వరరావు మాట్లాడుతూ ఫార్మసీ కోర్సులను అభ్యసించే విద్యార్థులకు వైద్య రంగంలో ఉండే విస్తృత ఉపాధి అవకాశాలను తెలిపారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ పారుపల్లి ఉషాకిరణ్‌కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ వీ జగన్నాథ్‌పాట్రో, వివిధ విభాగాల అధిపతులు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ గురుకుల కళాశాలలో పాఠ్యపుస్తక ప్రదర్శన

వర్క్‌షాపు నిర్వహిస్తున్న దృశ్యం

కొణిజర్ల, నవంబర్22: మండలంలోని తనికెళ్లలో నిర్వహిస్తున్న గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఇంగ్లిష్ విభాగం ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన, ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఇంగ్లిష్ డిపార్ట్‌మెంట్ హెచ్‌వోడీ ఐశ్వర్య ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ బీ.శ్రీవాణి, వైస్‌ప్రిన్సిపాల్ వై.నవ్య పాల్గొన్నారు.

గురుకుల కళాశాలలో వర్క్‌షాపు

తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల(బాలికలు) ఖమ్మంలో జువాలజీ, బోటనీ విభాగాలు సంయుక్తంగా ఆగ్రో ఎకాలజీ వర్క్‌షాపును శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంఐజేఏఆర్‌సీ ఇంటర్నేషనల్ ప్రాజెక్టు మేనేజర్ డాక్టర్ కృష్ణాకర్ పాల్గొని ఆగ్రోకల్చర్‌పై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ డీ శ్రీవాణీ, వైస్‌ప్రిన్సిపాల్ నవ్య, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఐశ్వర్య, జువాలజి విభాగ అధిపతి కే రజిత, యశోద, స్వర్ణలత, బోటని విభాగ అధిపతి ఏ దీప్తి, టీ జానకీ, అధ్యాపక బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.